జూబ్లీహిల్స్ రోడ్డునంబర్.5లో

శిథిలావస్థలో పార్కు

- కాలుష్య కాసారంలో సరస్సు
- పట్టించుకోని అధికారులు



కాలుష్య కాసారంగా మారిన సరస్సు



విరిగిన జారుడు బల్ల



ప్రమాదకరంగా ప్రహరీ

బంజారాహిల్స్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): పచ్చదనం అభివృద్ధి చేయడంతో పాటు చెరువును సంరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది. కళ్లెదుట పార్కులు శిథిలావస్థకు చేరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. జూబ్లీహిల్స్ రోడ్డునంబర్.5లో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న పార్కును థీమ్ కింద అభివృద్ధి చేయాల్సిన అధికారులు ఆ దిశగా కృషి చేయడం లేదు.

ప్రమాదకరంగా ప్రహరీ

జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ లే అవుట్‌లో పచ్చదనం పెంచేందుకు అనేక చోట్ల ఖాళీ స్థలాలను వదిలారు. ఇందులో భాగంగా రోడ్డు నంబర్.5లో కూడా సుమారు 600 గజాల స్థలం పార్కుకు కేటాయించారు. స్థానికుల కోరిక మేరకు కొన్ని సంవత్సరాల క్రితం పార్కును అభివృద్ధి చేశారు. దీని నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా సందర్శకుల సంఖ్య తగ్గుతూ వస్తుంది. ముఖ్యంగా పార్కు చుట్టూ నిర్మించిన ప్రహరీ శిథిలావస్థకు చేరింది. ప్రధాన గేటు వద్ద ఉన్న పెద్ద దిమ్మ కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇది కింద పడితే రోడ్డు మీద ప్రయాణించే వారికి ప్రమాదం పొంచి ఉంది.

సరస్సులో మురుగునీరు.. పిచ్చిమొక్కలు

పార్కులో సరస్సులు ఉండడం చాలా అరుదు. నగరవ్యాప్తంగా సరస్సులు ఉన్న పార్కుల్లో జూబ్లీహిల్స్ రోడ్డునంబర్.5లోని పార్కు ఒకటి. దీని ఏర్పాటు సమయంలో అందమైన సరస్సు ఉండేది. రానురాను కాలుష్య కాసారంగా మారింది. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నాలా సరస్సులో నుంచి మరోవైపు వెళ్తుండడంతో మురుగునీటి మయంగా మారింది. గతంలో ఈ సరస్సును శుభ్రం చేసి శుభ్రమైన నీరుతో నింపాలని అధికారులు ప్రతిపాదించారు. అంతేగాకుండా ఎగువ నుంచి వస్తున్న నాలా నీటిని మరోవైపు మళ్లించాలని సూచనలు చేశారు. ఇంత వరకు నిధుల కేటాయింపు జరగలేదు. కాలనీవాసులు ఈ విషయాన్ని పలుసార్లు పాలకుల దృష్టికి సైతం తీసుకెళ్లారు. ఎటువంటి స్పందన లేకపోవడంతో వారు కూడా వదిలేశారు. దీనికి తోడు స్థానికంగా ఉన్న బస్తీవాసులు సరస్సు చుట్టూ చెత్త వేయడంతో ముక్కుపుటాలదిరే దుర్వాసన వ్యాప్తి చెందుతుంది. కాలకృత్యాలు కూడా ఇక్కడే తీర్చుకుంటుండడంతో సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. పార్కు చుట్టూ ఫుట్‌పాత్‌లలో కూడా చెత్త నిండిపోవడంతో నడిచేందుకు కూడా వీలు లేని పరిస్థితి నెలకొంది. పార్కు మధ్యలో పిల్లల కోసం ఏర్పాటు చేసిన జారుడు బల్ల కూడా విరిగిపోయి ఎందుకు పనికి రాకుండా ఉంది. జూబ్లీహిల్స్‌లోని అనేక పార్కుల్లో థీమ్, ఔషధమొక్కలతో కూడిన ఉద్యానవనాలు ఉన్నాయి. పార్కు మాత్రం పిచ్చిమొక్కల ఆవాసంగా మారింది. ఎటుచూసినా పిచ్చిమొక్కలు పెరిగాయి. పార్కు మధ్య ల్యాన్ పూర్తిగా ఎండిపోయింది.

పచ్చదనాన్ని కాపాడాలి

పార్కుల్లో పచ్చదనాన్ని కాపాడాలి. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. అప్పుడే సందర్శకుల సంఖ్య పెరుగుతుంది. ఉదయం సమయంలో వాకర్స్ నిత్యం ఉపయోగించే ఫుట్‌పాత్‌లు, వాకింగ్ ట్రాక్‌లు, బెంచీల సదుపాయం ఉండేలా చూడాలి. రాత్రి కాగానే అసాంఘిక శక్తులు పెరుగుతున్నాయి. ఇలాంటి వారిపై పోలీసులు నిఘా పెంచాలి.

\- సుధాకర్, వాకర్

ఆక్రమణలకు గురికాకుండా చూడాలి

పార్కు స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలి. చాలాచోట్ల పార్కుల కోసం కేటాయించిన స్థలాలకు కనీసం రక్షణ చర్యలు చేపడితే బాగుంటుంది. జూబ్లీహిల్స్ రోడ్డునంబర్.5 పార్కు శిథిలావస్థకు చేరుకుంది. వాకింగ్ ట్రాక్ పెచ్చులూడిపోయి కనీసం నడిచేందుకు కూడా వీలు లేని దుస్థితి నెలకొంది. బల్లలు విరిగిపోయాయి.

\- సైదులు, వాకర్



ఎంత గాంధీ వేషమైనా బాలుడే కదా ఐస్‌క్రీమ్‌కు దాసుడే కదా. ఒంటికి సిల్వర్ రంగు పూసుకున్న ఈ బాలుడు మింట్‌కాంపౌండ్ రోడ్డులో ఐస్‌క్రీమ్ తింటూ 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కాడు.

- ఫొటో: స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి

హైడ్రా బాధితులకు విద్యార్థుల రాజకీయ పార్టీ అండ

పంజాగుట్ట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): హైడ్రా పేరుతో ఇళ్లను నేలమట్టం చేయడంపై విద్యార్థుల రాజకీయ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నష్టపరిహారం ఇవ్వాలని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యెచ్చు సునీల్ ఆరోపించారు. హైడ్రా బాధితులను ఆదుకోకపోతే సీఎం, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. సున్నం చెరువు సమీపంలో ఇళ్లను కోల్పోయిన బాధితులతో కలిసి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా బాధితులందరిని (సున్నం చెరువు, కత్వ చెరువు, అమీన్‌పూర్ చెరువు) ఏకతాటిపై తీసుకొచ్చి పోరాటం చేస్తామన్నారు. సమావేశం అనంతరం నేతలు సీఎం డౌన్ డౌన్ అని నినాదాలు చేస్తూ ప్రెస్‌క్లబ్ రోడ్డుపై బైఠాయించేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సమావేశంలో పార్టీ నాయకులు ఇజ్జగిరి కమలాకర్, పాక నవీన్ బాబు, మహిళా అధ్యక్షురాలు సాత్వికరెడ్డి, సాయిమహేష్, అనిల్ కమార్ యెచ్చు, వగ్గు వినయ్, అనికేత్ కోషిగా, భూక్యా నందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు

ఆధునిక వైద్య విధానాలను అందిపుచ్చుకోవాలి

- డాక్టర్ చంద్రశేఖర్

బేగంపేట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): ఆర్థోపెడిక్ రంగంలో వస్తున్న ఆధునిక వైద్య విధానాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ముందుకెళ్లాలని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి షోల్డర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. భుజం గాయాలు, విరగడం, కండరాలు దెబ్బతినడం, ఫ్రాజన్ షోల్డర్ వంటి సమస్యలను ఆర్థో స్కోపి, ఎండోస్కోపీ విధానాలతో సరి చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. మంగళవారం బేగంపేటలోని కిమ్స్-సన్‌షైన్ ఆస్పత్రిలో సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో షోల్డర్ సమస్యలకు 'ఆధునిక శస్త్ర చికిత్సలు' అనే అంశంపై లైవ్ సర్జరీతో పాటు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక శస్త్రచికిత్స విధానాలను నిపుణులకు తెలియజేసేందుకు వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు ఆస్ట్రేలియా, బ్రిస్‌బేయిన్‌కు చెందిన షోల్డర్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ ఆసీస్‌గుప్తా హాజరయ్యారు. భుజం నొప్పి, గాయాలు, శస్త్ర చికిత్సలు వంటి అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో కిమ్స్ సన్‌షైన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ అండ్ ఆర్థో స్కోపి సర్జన్ డాక్టర్ కుషాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 80 మంది శస్త్ర చికిత్స నిపుణులు పాల్గొన్నారు.

వేగంగా చెట్లకొమ్మల తొలగింపు

బేగంపేట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రోడ్డుకిరువైపులా అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను జీహెచ్‌ఎంసీ సిబ్బంది మంగళవారం తొలగించారు. ఈ పనులను సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతయాదవ్ పరిశీలించారు. అనంతరం డివిజన్‌లోని కుందన్‌బాగ్, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాల్లో అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. కుందన్‌బాగ్‌లోని డ్రైనేజీ పనులను పరిశీలించారు. స్థానికంగా నెలకొన్న పారిశుధ్యం, సివరేజీ పనులను వేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

13 నుంచి వైర్‌మన్, సూపర్‌వైజర్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): వైర్‌మన్, సూపర్‌వైజర్ పరీక్ష రాసే ప్రైవేట్ సెక్టార్ ఎలక్ట్రీషియన్లకు ఈనెల 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు సభ్యులు నేమాల బెనర్జీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం వైర్‌మన్, సూపర్‌వైజర్ పరీక్షలను తెలంగాణలో స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహిస్తోందని, వీటిని రాస్తున్న అభ్యర్థులకు పదిహేను ఏళ్లుగా ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని డా.బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తిభవన్‌లో ఈ ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 7989349899, 9848258202లో సంప్రదించాలని సూచించారు.

14, 15వ తేదీల్లో ఇంటర్నేషనల్ అకాడమిక్ కాన్ఫరెన్స్

పంజాగుట్ట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): స్టూడెంట్స్ ఇస్లాం ఆర్గనైజేషన్(ఎస్ఐఓ) ఆధ్వర్యంలో బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లోని భాస్కర ఆడిటోరియంలో ఈనెల 14, 15 తేదీల్లో ఇంటర్నేషనల్ అకాడమిక్ కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నామని ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ హఫీజ్ తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు పోస్టర్‌ను సదస్సు కన్వీనర్ అబ్దుల్ సలాం షాకీర్, హైదర్ ఖురేషీలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ట్రేసింగ్ ట్రాజెక్టరీస్,రీఇమేజింగ్ ముస్లిం పాలిటిక్స్, స్టేట్ పాలిటిక్స్ అండ్ ఇండియన్ ముస్లిమ్స్ అనే అంశాలపై సదస్సులో చర్చిస్తామని అబ్దుల్ హఫీజ్ తెలిపారు.



ప్రదర్శనలో సందర్శకులు

ఆకట్టుకుంటున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

బంజారాహిల్స్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): అన్నిరకాల ఉత్పత్తులను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో పేరిట ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన మహిళలను ఆకట్టుకుంటుంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్‌బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాళ్లలో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ప్రవేశం ఉచితం అని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శన బుధవారంతో ముగియనున్నది.

నిథిమ్‌లో టూరిజం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్(నిథిమ్)లో టూరిజం కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత కళాశాలగా కొనసాగుతున్న నిథిమ్‌లో ఇంటర్ పాసైన విద్యార్థులు బీఎస్సీ, బీబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ అడ్మిషన్లకు, డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు ఎంబీఏ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు జాతీయ, అంతర్జాతీయస్థాయి కంపెనీల్లో ఉద్యోగాలు పొందే అవకాశం లభిస్తుందని చెప్పారు. అడ్మిషన్, ఇతర వివరాలకు 9553700034, 9553700035లో సంప్రదించాలని సూచించారు.



ఫిలింనగర్‌లో నివాళులర్పిస్తున్న ఫిలింనగర్ 18 బస్తీల అధ్యక్షుడు మామిడి నర్సింగరావు, కాటూరి రమేష్, ఆకుల రాజు తదితరులు



చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

చాకలి ఐలమ్మ చరిత్రను భావితరాలకు చెప్పాలి

పంజాగుట్ట/ఎర్రగడ్డ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన యోధురాలు చాకలి ఐలమ్మ చరిత్ర భావితరాలకు తెలియచెప్పాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆమె వర్ధంతి సందర్భంగా మంగళవారం వెంగళరావునగర్ డివిజన్ కృష్ణకాంత్ పార్కు వద్దనున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన పోరాటాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య, జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 డీఎంసీ జకియా సుల్తానా, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ కృష్ణవేణి, రజక సంఘం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజురజక, విజయ్ ముదిరాజ్, రామకృష్ణ, వేణుగోపాల్,మాజీ కార్పొరేటర్ శ్యామ్‌ముదిరాజ్, సురేష్‌ముదిరాజ్, పవన్ ముదిరాజ్, ఆంజనేయులు, బాలకృష్ణ, నర్సింగరావు, బాలరాజు, సుశీల్, కె.లక్ష్మి, స్వాతి తదితరులు పాల్గొన్నారు. జవహర్‌నగర్‌లోని ఐలమ్మ విగ్రహానికి వినియోగదారుల హక్కుల ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి, తదితరులు నివాళులర్పించారు. మోతినగర్‌లో ఐలమ్మ చిత్రపటానికి సంఘ సేవకుడు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, మోతినగర్ రజక సంఘం అధ్యక్షుడు సంపత్, సభ్యులు రాపర్తి అశోక్, లక్ష్మణ్, బిక్షపతి, సిహెచ్ నాగరాజు, ప్రవీణ్ కుమార్, యాకయ్య నివాళులర్పించారు.

జలమండలికి చెన్నై వాటర్‌బోర్డు అధికారులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): చెన్నై వాటర్‌బోర్డు అధికారులు మంగళవారం ఖైరతాబాద్ జలమండలిని సందర్శించారు. చెన్నై ఎండీ డాక్టర్ టీజీ వినయ్ సారథ్యంలో 8 మంది ప్రతినిధుల బృందం కార్యాలయానికి వచ్చి హైదరాబాద్ ప్రజలకు జలమండలి అందిస్తున్న సేవలు, తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణలో అవలంబిస్తోన్న పద్ధతులు, సాంకేతిక వినియోగం, రెవెన్యూ అంశాలపై అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా ఎండీ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈఎన్‌సీ, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ జలమండలి అందిస్తున్న సేవలు, చేపట్టిన సంస్కరణలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. అలాగే తాగునీరు, మురుగునీటి నిర్వహణ, ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికత, సామగ్రి, జెట్టింగ్ మిషన్, సివర్ క్రాక్ మిషన్, తదితర యంత్రాల పనితీరును తెలియజేశారు. ఐటీ విభాగంలో తీసుకొచ్చిన డిజిటల్ మానిటరింగ్, యాన్యువల్ మెయింటనెన్స్ సిస్టం(ఏఎంఎస్), సేఫ్టీ ప్రోటోకాల్ టీమ్స్(ఎస్పీటీ), జలమండలి రూపొందించిన యాప్‌ల పనితీరును వివరించారు. కార్యక్రమంలో చెన్నై వాటర్‌బోర్డు సూపరింటెండింగ్ ఇంజనీర్ శివకుమార్, ఏరియా ఇంజనీర్ విజయ్‌కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాధవి, అసిస్టెంట్ ఇంజనీర్ శివశంకరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన జలమండలి అధికారులు



ఖైరతాబాద్‌లో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, తదితరులు



భారీ గణపతి వద్ద బారులు తీరిన భక్తులు

ఖైరతాబాద్ భక్తుల సేవలో ఎమ్మెల్యే దానం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లో భక్తులకు ప్రతి రోజూ ఒక్కోరకం ప్రసాదం పంపిణీ జరుగుతోంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో స్థానిక శాఖ మైదానంలో ప్రసాదాలు తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. దీంతో పాటు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి దర్శనం కోసం వచ్చే భక్తుల సేవలో నిమగ్నమైన పోలీసులు, ఎన్‌సీసీ కెడెట్లు, వలంటీర్లకు మధ్యాహ్నం, రాత్రి భోజనాలు పంపిణీ చేస్తున్నారు. పోలీసులకు సహకరిస్తూ ఉత్సవ కమిటీ భక్తుల సేవలో నిమగ్నమై పనిచేస్తోంది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు రాంరెడ్డి, అశోక్, లక్ష్మణ్ యాదవ్, మహేందర్‌బాబు, చంద్రశేఖర్, మహేష్‌యాదవ్, ప్రవీణ్, కుమార్, నడికుడి శివ, సింగరి రాజ్‌కుమార్, వీణామాధురి, బాలకుమార్, రాచప్ప, సతీష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కమలానంద భారతిస్వామిజీకి సన్మానం

ప్రముఖుల పూజలు

నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, కమలానంద భారతి స్వామిజీతో పాటు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, ఆర్ఎస్ఎస్ అఖిల భారత అధికారి శ్యాంజీ తదితరులు ఖైరతాబాద్ గణేశ్‌ను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.



ఘోష్ వాయిస్తున్న ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు

ఆర్ఎస్ఎస్ మార్షల్ మ్యూజిక్

ఆర్ఎస్ఎస్ తమ ఘోష్ నాదాన్ని వినిపించింది. భాగ్యనగర్ విభాగ్ ఆధ్వర్యంలో భారతీయ రాగాలతో కూడిన రణ సంగీతం(మార్షల్ మ్యూజిక్) పేరిట చేసిన ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దాదాపు 45 నిమిషాలపాటు సాగిన ఈ ప్రదర్శనలో స్వయంసేవకులు తమ వాయిద్యాలైన ఆనక్, వంశీ, శంఖ, నాగాంగ్ వాయిద్యాలతో శ్రీరామ్, అజయ్, కిరణ్, ఉదయ్, కావేరి, పరమార్థ, చేతక్, సోనభద్ర, గాయత్రి, మేవాడ్ తదితర రచనలు వాయించి సందర్శకులను మంత్రముగ్ధులను చేశారు. దేశంలోనే పేరుగాంచిన ఖైరతాబాద్ గణపతికి ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘోష్ నాదంతో నివేదన సమర్పించామని భాగ్యనగర్ విభాగ్ సహ కార్యవాహ వరకాల కృష్ణ, ప్రాంత ఘోష్ ప్రముఖ్ ప్రకాష్ తెలిపారు.

నిమజ్జనాలకు ఏర్పాట్లు చేయండి

బోరబండ/అమీర్‌పేట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): గణనాథుల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ అధికారులకు సూచించారు. మంగళవారం సైట్-1 తురెబాజ్‌ఖాన్ కమ్యూనిటీహాల్లో జీహెచ్‌ఎంసీ, పోలీస్, విద్యుత్, రోడ్లు, భవనాలు, జలమండలి శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులు పాల్గొన్నారు. బల్కంపేట వరసిద్ధి వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారీ పాల్గొన్నారు.



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుని కళాశాలకు వచ్చిన డా.నందవరం మృదులను సన్మానిస్తున్న బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు

- బేగంపేట, ఆంధ్రజ్యోతి

చిత్రపురి కమిటీలపై కేసులు నమోదు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): చిత్రపురికాలనీ కమిటీలపై సైబరాబాద్ ఈఓడబ్ల్యూ(ఆర్థిక నేరాల విభాగం) పోలీసులు మూడు కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. చిత్రపురికాలనీలో జరిగిన అవకతవకలు, మోసాలపై పలువురు బాధితులు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. చిత్రపురి పాత కమిటీ, కొత్త కమిటీ సభ్యులు మోసాలకు పాల్పడుతూ రూ.కోట్లలో డబ్బులు దండుకున్నారని ఆధారాలతో సహా సీపీకి ఫిర్యాదు చేశారు. దాంతో రెండు కమిటీలకు చెందిన మొత్తం 21 మందిపై నాన్ బెయిలబుల్ 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. కాగా, దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి పూర్తి వివరాలు తెలియజేయాలని ఈఓడబ్ల్యూ డీసీపీని ఆదేశించినట్లు తెలిసింది. కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉంది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి ఫుట్‌పాత్‌పై మృతిచెందాడు. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. లక్డీకాపూల్ సింగర్ కుట్టు మిషన్ల దుకాణం వద్ద మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ఓ వ్యక్తి పడిపోయి ఉన్నట్లు స్థానికులు 100కు సమాచారం ఇచ్చారు. 108కు సమాచారం ఇవ్వగా సిబ్బంది వచ్చి చనిపోయినట్లు ధ్రువీకరించారు. మృతుడి వయస్సు 45 సంవత్సరాలు ఉంటుందని, నీలి రంగు జీన్స్ ప్యాంట్, తెల్లటి చొక్కా ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిస్తే ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లోగాని, 8712661531, 8712569244లో సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న గాంధీ వైద్యులు

ఆత్మహత్యల నివారణపై గాంధీలో అవగాహన సదస్సు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): జీవితం ఎంతో విలువైందని గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా అన్నారు. మంగళవారం గాంధీ మెడికల్ కాలేజీ ఆవరణలో ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బ్రోచర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతో విలువైన జీవితాన్ని చిన్న చిన్న కారణాలతో ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పవవద్దని సూచించారు. జీవితం ఎంతో విలువైందన్నారు. గత ఏడాది 1 లక్షా 64 వేల మంది వివిధ కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. సదస్సులో గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారి, గాంధీ మెడికల్ వైస్ ప్రిన్సిపాల్ రవి శేఖర్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విద్యాలత, గాంధీ సైకియాట్రి విభాగం ఇన్‌చార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ అనుపమ, పీజీ విద్యార్థులు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

దళిత జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి

బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): రవీంద్రభారతిలో ఈ నెల 27న జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రాజు తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లిలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ముత్యపాగ శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు రాయుడు, రఘు రాజు, ప్రవీణ్, మూర్తి పాల్గొన్నారు.

నిమజ్జనానికి కృత్రిమ కొలనుల ఏర్పాటు

చిలకలగూడ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ మునిసిపల్ మైదానంలో భక్తులు వినాయక నిమజ్జనానికి జీహెచ్‌ఎంసీ కృత్రిమ కొలనులు ఏర్పాటు చేసింది. మట్టి వినాయకులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకి వేరు వేరుగా 10 అడుగుల లోపు విగ్రహాలను ఇక్కడ నిమజ్జనం చేసుకొనే అవకాశం కల్పించారు. ఇళ్లల్లో పూజ చేసిన వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు దాదాపు 150 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు, రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశముందని జీహెచ్‌ఎంసీ సిబ్బంది తెలిపారు. వచ్చిన వినాయక విగ్రహాలను, పూజ సామాగ్రి వేరుచేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేశారు.

14, 15వ తేదీల్లో ఇంటర్నేషనల్ అకాడమిక్ కాన్ఫరెన్స్

పంజాగుట్ట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): స్టూడెంట్స్ ఇస్లాం ఆర్గనైజేషన్(ఎస్ఐఓ) ఆధ్వర్యంలో బీఎం బిర్లా సైన్స్ సెంటర్‌లోని భాస్కర ఆడిటోరియంలో ఈనెల 14, 15 తేదీల్లో ఇంటర్నేషనల్ అకాడమిక్ కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నామని ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ హఫీజ్ తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు పోస్టర్‌ను సదస్సు కన్వీనర్ అబ్దుల్ సలాం షాకీర్, హైదర్ ఖురేషిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ట్రేసింగ్ ట్రాజెక్టరీస్,రీఇమేజింగ్ ముస్లిం పాలిటిక్స్, స్టేట్ పాలిటిక్స్ అండ్ ఇండియన్ ముస్లిమ్స్ అనే అంశాలపై సదస్సులో చర్చిస్తామని అబ్దుల్ హఫీజ్ తెలిపారు.



బాధితుడిని అదుపులోకి తీసుకున్న ఆర్పీఎఫ్ నాగమ్మ టీం బృందం

ఆత్మహత్య చేసుకునేందుకు రైలు ఎక్కిన వ్యక్తి

● **కౌన్సిలింగ్ సెంటర్‌కు తరలింపు**

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి ఆత్మహత్య చేసుకునేందుకు రైలు ఎక్కాడని సమాచారం అందుకున్న సికింద్రాబాద్ డివిజనల్ ఆర్పీఎఫ్ శక్తి నాగమ్మ మహిళా టీం బాధితుడిని రైలులో రక్షించారు. బేగంపేట్ ఆర్పీఎఫ్ ఎస్సై నసీమా తెలిపిన వివరాల ప్రకారం... భోంగీర్ రాయగిరి ప్రాంతానికి చెందిన కె. మురళీదర్(43) అనే వ్యక్తి రైలు ఎక్కి ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్తున్నాడని కుటుంబ సభ్యులు నుంచి శక్తి నాగమ్మ ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుళ్ల శ్రీనివాస్, డాలీ సమాచారం అందుకున్నారు. వెంటనే సికింద్రాబాద్ నుంచి బయల్దేరి వెళుతున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీ చేస్తుండగా మురళీదర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా వ్యక్తి గత కారణాలు ఉన్నాయని విచారణలో వెల్లడైంది. ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు ప్రభుత్వ కౌన్సెలింగ్ కేంద్రానికి తరలించారు. ఎవరూ కూడా వివిధ కారణాలతో ఆత్మహత్యలు చేసుకోవద్దని కౌన్సెలింగ్ ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని ఎస్సై సూచించారు.

రైలు ఎక్కబోయి కిందపడి వ్యక్తి మృతి



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): కదులుతున్న రైలు ఎక్కబోతు ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి రైలు కిందపడి అక్కడికక్కడే మరణించిన ఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన దీరజ్ కుమార్(40) బీహార్‌కు వెళ్లేందుకు మంగళవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం నంబర్ 1లో ఎక్కాల్సిన రైలు కదులుతుండగా రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారీ పట్టాలపై పడిపోవడంతో రెండు కాళ్లపై రైలు వెళ్లింది. రెండు కాళ్లు తెగిపోవడంతో తీవ్ర గాయాలతోనే అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో వృద్ధుడు...



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఓ వృద్ధుడు రైల్వే స్టేషన్‌లో చనిపోయాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం నంబర్ 6, 7లో గుర్తుతెలియని 70 ఏళ్ల ఉన్న వృద్ధుడు చనిపోయి ఉన్నాడని తోటి ప్రయాణికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాల వద్ద ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ క్యాబిన్ వద్ద మంగళవారం గుర్తుతెలియని 55 ఏళ్ల వ్యక్తి రైలు పట్టాల పక్కన చనిపోయి ఉన్నాడని సమాచారం తెలుసుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి గాంధీ మార్చురీకి తరలించారు. రైలు వస్తున్న సమయంలో తల పట్టాలపై పెట్టి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయని రైల్వే పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, టీపీసీసీ కార్యదర్శి బొల్లు కిషన్ తదితరులు



మెట్టుగూడ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆనంద్ గౌడ్, నాగేశ్వర రెడ్డి తదితరులు

చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

బౌద్ధనగర్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారిణి, తొలి భూపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి మంగళవారం బౌద్ధనగర్‌లో జరిగింది. రజక సంఘం సభ్యులు శంకర్, బాల య్య, కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా రెండు సంవత్సరాల నుంచి నిర్వహించడం, స్మరించుకోవటం సంతోషంగా ఉందని, స్త్రీలు చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిదత్తు, నేతి సత్యనారాయణ, అజయ్‌నాయుడు, ఎన్.శ్యామ్‌కుమార్, సతీష్‌రాజ్, ఓంలు, సురేష్, పంపర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి మడ్‌ఫోర్టు మైదానంలోని ధోబీఘాట్‌లో జరిగింది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, టీపీసీసీ కార్యదర్శి బొల్లు కిషన్ తదితరులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

చిలకలగూడ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ చౌరస్తాలో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ రాజేశ్వరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. వీరనారి ఐలమ్మ మహిళాలోకానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర రెడ్డి, అధికార ప్రతినిధి శారదా మల్లేష్, సరోజ, అనూష, రాజామణి తదితరులు పాల్గొన్నారు.

బాడీ బిల్డర్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధం



విజేతకు మెమెంటోను అందజేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్

ముషీరాబాద్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బాడీ బిల్డర్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. తెలంగాణ అమెచ్యూర్ బాడీ బిల్డర్ అండ్ ఫిట్‌నెస్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సయ్యద్ హకీం హుస్సేన్ క్లాసిక్ 2024 పేరిట 38వ మిస్టర్ అండ్ మిసెస్ సౌత్ ఇండియా సెలక్షన్ ట్రయల్ ఓపెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం ముషీరాబాద్‌లోని ఆయేషా ఫంక్షన్ హాల్‌లో జరిగాయి. పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 200 మంది బాడీ బిల్డర్స్ పాల్గొన్నారు. మొత్తం 15 కేటగిరీలలో పోటీలు జరిగాయి. ప్రథమ బహుమతి రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి రూ. 3 వేలు, తృతీయ బహుమతికి రూ. 2 వేలు, మెడల్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, ఆల్ అహద్ ఎండీ అండ్ ఛైర్మన్ సయ్యద్ హకీం హుస్సేన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బాడీ బిల్డర్స్‌ను ప్రోత్సహించేందుకు సయ్యద్ హకీం ఈ పోటీలను నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్ హుస్సేన్ తెలంగాణ అమెచ్యూర్ బాడీ బిల్డర్ అండ్ ఫిట్‌నెస్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్యక్షుడు బెన్ని ఫ్రాన్సిస్, ప్రధాన కార్యదర్శి ఎంఏ సలీం, కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ ఎజాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై హైకోర్టు తీర్పు బీసీలకు శుభపరిణామం



సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రాజ్‌గౌడ్

రాంనగర్, సెప్టెంబర్ 10(ఆంధ్రజ్యోతి): కులగణనపై హైకోర్టు తీర్పు బీసీలకు శుభపరిణామం అని తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ అన్నా రు. బీసీ కులగణన పూర్తిచేసి నివేదిక సమర్పించాలని రాష్ట ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం హర్షణీయమన్నారు. మంగళవారం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హర్షణీయం

మూడు నెలల కాల వ్యవధిలో బీసీ కులగణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన బీసీ నాయకుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులగణన చేయాలని హైకోర్టు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సమావేశంలో బీసీ సంఘం నేతలు జిల్లపల్లి అంజి, పి. సతీష్, హేమంత్, బాలయ్య పాల్గొన్నారు.

వీసీలను నియమించాలని గవర్నర్‌కు పోస్టుకార్డులతో విన్నపం



గవర్నర్‌కు పోస్టుకార్డుల ద్వారా విన్నవిస్తున్న విద్యార్థులు

తార్నాక, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం వైస్ చాన్సలర్ (వీసీ)లను నియమించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ మంగళవారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణ నుంచి గవర్నర్‌కు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు టీకే శివప్రసాద్ మాట్లాడుతూ, వర్సిటీల్లో వైస్ చాన్సలర్లు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది లేకపోవడం వల్ల ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణలోని అన్ని వర్సిటీలకు వీసీలను నియమించడంతో పాటు, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలను భర్తీ చేసి వర్సిటీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేప ట్టాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు భాస్కర్, నరేంద్ర, శ్రీనివాస్, సాయితేజ, మోహన్ రెడ్డి, సంధ్య, సుజాత, శ్యామల పాల్గొన్నారు.

నిథిమ్‌లో టూరిజం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్)లో టూరిజం కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత కళాశాలగా కొనసాగుతున్న నిథిమ్‌లో ఇంటర్ పాసైన విద్యార్థులు బీఎస్సీ, బీబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ అడ్మిషన్లకు, డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు ఎంబీఏ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీల్లో ఉద్యోగాలు పొందే అవకాశం లభిస్తుందని చెప్పారు. అడ్మిషన్, ఇతర వివరాలకు సెల్: 9553700034, 9553700035 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

13 నుంచి వైర్‌మన్ సూపర్‌వైజర్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఉచిత శిక్షణ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): వైర్‌మన్, సూపర్‌వైజరీ పరీక్ష రాసే ప్రైవేట్ సెక్టార్ ఎలక్ట్రీషియన్లకు ఈనెల 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు సభ్యులు నేమాల బెనర్జీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం వైర్‌మన్, సూపర్‌వైజరీ పరీక్షలను తెలంగాణలో స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహిస్తోందని, వీటిని రాస్తున్న అభ్యర్థులకు పదిహేను ఏళ్లుగా ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని డా.బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తి భవన్‌లో ఈ ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 7989349899, 9848258202 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జలమండలికి చెన్నై వాటర్‌బోర్డు అధికారులు



సమావేశమైన జలమండలి అధికారులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): చెన్నై వాటర్‌బోర్డు అధికారులు మంగళవారం ఖైరతాబాద్ జలమండలిని సందర్శించారు. చెన్నై ఎండీ డాక్టర్ టీజీ వినయ్ సారథ్యంలో 8 మంది ప్రతినిధుల బృందం కార్యాలయానికి వచ్చి హైదరాబాద్ ప్రజలకు జలమండలి అందిస్తున్న సేవలు, తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణలో అవలంబిస్తోన్న పద్ధతులు, సాంకేతిక వినియోగం, రెవెన్యూ అంశాలపై అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా ఎండీ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈఎన్‌సీ, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ జలమండలి అందిస్తున్న సేవలు, చేపట్టిన సంస్కరణలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. అలాగే తాగునీరు, మురుగునీటి నిర్వహణ, ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికత, సామగ్రి, జెట్టింగ్ మిషన్, సివర్ క్రాక్ మిషన్, తదితర యంత్రాల పనితీరును తెలియజేశారు. ఐటీ విభాగంలో తీసుకొచ్చిన డిజిటల్ మానిటరింగ్, యాన్యువల్ మెయింటనెన్స్ సిస్టం(ఏఎంఎస్), సేఫ్టీ ప్రోటోకాల్ టీమ్స్(ఎస్పీటీ), జలమండలి రూపొందించిన యాప్‌ల పనితీరును వివరించారు. కార్యక్రమంలో చెన్నై వాటర్‌బోర్డు సూపరింటెండింగ్ ఇంజనీర్ శివకుమార్, ఏరియా ఇంజనీర్ విజయ్‌కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాధవి, అసిస్టెంట్ ఇంజనీర్ శివశంకరి తదితరులు పాల్గొన్నారు.

చాగంటి కోటేశ్వరరావుకు ఆచార్య జీవీఎస్ సాహితీ పురస్కారం

రవీంద్రభారతి, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): ధృవం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాచస్పతి, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు ఆచార్య జీవీఎస్ సాహితీ పురస్కారాన్ని, ఆచార్య సి.మృణాళినికి సుశీలాసుబ్రహ్మణ్యం సారస్వత పురస్కారాన్ని ప్రదానం చేశారు. మంగళవారం తెలుగు వర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఏఎస్ విశ్రాంత అధికారి డా. కేవీ రమణాచారి పురస్కార గ్రహీత చాగంటి కోటేశ్వరరావును సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కళలు, కళాకారులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి, ముక్తేవి భారతి, వెంకట్ చంగపల్లి, జె.చెన్నయ్య సౌమ్య వారణాసి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఖైరతాబాద్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి ఫుట్‌పాత్‌పై మృతిచెందాడు. ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం.. లక్డీకాపూల్ సింగర్ కుట్టు మిషన్ల దుకాణం వద్ద మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో ఓ వ్యక్తి పడిపోయి ఉన్నట్లు స్థానికులు 100కు సమాచారం ఇచ్చారు. 108 కు సమాచారం ఇవ్వగా సిబ్బంది వచ్చి చనిపోయినట్లు ధ్రువీకరించారు. మృతుడి వయస్సు 45 సంవత్సరాలు ఉంటుందని, నీలి రంగు జీన్స్ ప్యాంట్, తెల్లటి చొక్కా ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిస్తే ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లోగాని, 8712661531, 8712569244లో సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

● **కార్పొరేటర్ సామల హేమ**



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ హేమ

బౌద్ధనగర్, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్‌లో కొన్ని ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని కార్పొరేటర్ సామల హేమ అన్నారు. మంగళవారం ముషీరాబాద్ మండల కార్యాలయంలో తహసీల్దార్ రానా ప్రతాప్‌సింగ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ భూమిలో కొంతభాగాన్ని అక్రమంగా ఆక్రమించినట్లు తన దృష్టికి వచ్చిందని, సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరినట్లు కార్పొరేటర్ తెలిపారు. అనంతరం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌ను కార్పొరేటర్ హేమ కలిసారు. సీతాఫల్‌మండి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో లో ప్రెజర్‌తో వస్తుందని, కలుషితనీటి సమస్యపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.



బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో కూరగాయలను ప్యాకింగ్ చేయిస్తున్న మార్కెట్ యార్డు సెక్రటరి వెంకన్న

వరద బాధితులకు కూరగాయల తరలింపు

బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఖమ్మం జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం పరిసర ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలలకు తినడానికి తిండిలేకుండా అల్లాడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఖమ్మం వరదబాధితులను ఆదుకోవడానికి బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ యార్డు సెక్రటరి వెంకన్న ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి మార్కెట్‌యార్డు నుంచి 13 టన్నుల వివిధ రకాల కూరగాయలను మంగళవారం తరలించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఒక్కో బ్యాగులో ఐదు రకాల కూరగాయలను ఉంచినట్లు, దాదాపు 300 కుటుంబాలకు కూరగాయల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.



బేగంపటకు చెందిన అబ్దుల్ జలీల్‌కు సీఎం సహాయ నిధి నుంచి రూ.31 వేల ఆర్థిక సహాయం మంజూరయ్యింది. మంగళవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయం వద్ద జలీల్ భార్యకు చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీహరి, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

-మారేడుపల్లి, ఆంధ్రజ్యోతి



టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌ను మంగళవారం రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి దాడిగా సందీప్ రాజ్‌తో పాటు అడ్డగుట్ట డివిజన్ మాజీ అధ్యక్షుడు గంట రాజు సాగర్, సికింద్రాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సురేష్, అనంత కృష్ణారావు, భూమతి, హరి, లీగల్ నవీన్, సాయి, చందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించారు.

-అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు

ఆధునిక వైద్య విధానాలను అందిపుచ్చుకోవాలి

● **డాక్టర్ చంద్రశేఖర్**

బేగంపేట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): ఆర్థోపెడిక్ రంగంలో వస్తున్న ఆధునిక వైద్య విధానాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ ముందుకెళ్లాలని కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి షోల్డర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. భుజం గాయాలు, విరగడం, కండరాలు దెబ్బతినడం, ఫ్రాజన్ షోల్డర్ వంటి సమస్యలను ఆర్థో స్కోపి, ఎండోస్కోపీ విధానాలతో సరి చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. మంగళవారం బేగంపేటలోని కిమ్స్-సన్‌షైన్ ఆస్పత్రిలో సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో షోల్డర్ సమస్యలకు 'ఆధునిక శస్త్ర చికిత్సలు' అనే అంశంపై లైవ్ సర్జరీతో పాటు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక శస్త్రచికిత్స విధానాలను నిపుణులకు తెలియజేసేందుకు వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు ఆస్ట్రేలియా, బ్రిస్‌బేయిన్‌కు చెందిన షోల్డర్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ ఆనీస్‌గుప్తా హాజరయ్యారు. భుజం నొప్పి, గాయాలు, శస్త్ర చికిత్సలు వంటి అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో కిమ్స్ సన్‌షైన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ అండ్ ఆర్థో స్కోపి సర్జన్ డాక్టర్ కుషాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 80 మంది శస్త్ర చికిత్స నిపుణులు పాల్గొన్నారు.

వేగంగా చెట్లకొమ్మల తొలగింపు

బేగంపేట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రోడ్డుకిరువైపులా అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను జీహెచ్ఎంసీ సిబ్బంది మంగళవారం తొలగించారు. ఈ పనులను సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతయాదవ్ పరిశీలించారు. అనంతరం డివిజన్‌లోని కుందన్‌బాగ్, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాల్లో అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. కుందన్‌బాగ్‌లోని డ్రైనేజీ పనులను పరిశీలించారు. స్థానికంగా నెలకొన్న పారిశుధ్యం, సివరేజీ పనులను వేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

హైడ్రా బాధితులకు విద్యార్థుల రాజకీయ పార్టీ అండ

పంజాగుట్ట, సెప్టెంబర్ 10 (ఆంధ్రజ్యోతి): హైడ్రా పేరుతో ఇళ్లను నేలమట్టం చేయడంపై విద్యార్థుల రాజకీయ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నష్టపరిహారం ఇవ్వాలని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యెచ్చు సునీల్ ఆరోపించారు. హైడ్రా బాధితులను ఆదుకోకపోతే సీఎం, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. సున్నం చెరువు సమీపంలో ఇళ్లను కోల్పోయిన బాధితులతో కలిసి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా బాధితులందరిని (సున్నం చెరువు, కత్వ చెరువు, అమీన్‌పూర్ చెరువు) ఏకతాటిపై తీసుకొచ్చి పోరాటం చేస్తామన్నారు. సమావేశం అనంతరం నేతలు సీఎం డౌన్ డౌన్ అని నినాదాలు చేస్తూ ప్రెస్‌క్లబ్ రోడ్డుపై బైఠాయించేందుకు ప్రయత్నించారు. అప్పటికే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సమావేశంలో పార్టీ నాయకులు ఇజ్జగిరి కమలాకర్, పాక నవీన్ బాబు, మహిళా అధ్యక్షురాలు సాత్వికరెడ్డి, సాయిమహేష్, అనిల్ కమార్ యెచ్చు, వగ్గు వినయ్, అనికేత్ కోషిగా, భూక్యా నందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.